క్లుప్తంగా

స్పెషల్ లీవ్ మంజూరు చేయాలని వినతి

పులివెందుల రూరల్ : పులివెందుల డివిజన్ ఏపీఈఈ యూనియన్ 1104 డివిజన్ అధ్యక్షుడు శివప్రసాద్, సెక్రటరీ సుదర్శన్, డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ అబ్దుల్ సలీంలు శుక్రవారం ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోష్‌రావును కలిసి జేఎల్‌ఎంలు విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదాలకు గురైనప్పుడు వారికి స్పెషల్ లీవ్‌లు మంజూరు చేయాలన్నారు. అలాగే వారికి వేతనాలు కూడా మంజూరు చేయాలని సీఎండీకి వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి ఏదైనా ప్రమాదాలు సంభవించినప్పుడు వారికి తగిన న్యాయం చేసేవిధంగా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జయరామిరెడ్డి, రీజనల్ వర్కింగ్ ప్రసిడెంట్ అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా కరీముల్లా నియామకం



ఎర్రగుంట్ల : జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా ఎర్ర గుంట్లకు చెందిన షేక్ కరీముల్లాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. షేక్ కరీముల్ల పట్టణంలోని వైఎస్సార్ సీపీలో మైనార్టీల తరుపున ప్రధాన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డికి రుణపడి ఉంటానన్నారు.

నేత్రదానం



కార్నియాలను అందుకుంటున్న రాజు

పులివెందుల టౌన్ : స్థానిక అంకాలమ్మ ఆలయ సమీపంలోని భూమిరెడ్డి కళావతమ్మ శుక్రవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించడంతో స్నేహిత అమృతహస్తం సేవా సమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజు టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి నివాసానికి చేరుకుని కార్నియాలను సేకరించి హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. నేత్రదానం చేయాలనుకునే వారు 9966509364, 7093204537 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప కుటుంబ సభ్యులను అభినందించారు.

అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట



ఇసుక తరలిస్తున్న అక్రమ మార్గాన్ని జేసీబీతో తొలగిస్తున్న ఏఎస్‌ఐ రమణ

కమలాపురం : పాపాఘ్ని నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న అక్రమార్కులకు ఎస్‌ఐ చిన్నపెద్దయ్య అడ్డుకట్ట వేశారు. కొంత కాలంగా పాపాఘ్ని నది సమీపంలోని జడ్‌హెచ్‌డీసీ భూముల్లో దారి ఏర్పాటు చేసుకుని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. దీంతో ఆ భూముల రైతులు శుక్రవారం ఎస్‌ఐ చిన్నపెద్దయ్యను ఆశ్రయించారు. దీంతో ఎస్‌ఐ తన సిబ్బందికి అక్కడికి పంపించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మార్గానికి జేసీబీతో గండి కొట్టి అడ్డుకట్ట వేశారు. కాగా రైతులు ఎస్‌ఐకి కృతజ్ఞతలు తెలియజేశారు.

అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలి



మహిళా సంరక్షణ పోలీసులతో మాట్లాడుతున్న సీఐ రాజు

పులివెందుల : మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అర్బన్ సీఐ రాజు అన్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో మహిళా సంరక్షణ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు సమాచారం సేకరించాలన్నారు. గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేవిధంగా సమాచారాన్ని పై అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు.

రేపటి నుంచి దసరా ఉత్సవాలు

వీరపునాయునిపల్లె : మండలంలోని తలపనూరు గంగమ్మ, అనిమెల సంగమేశ్వర దేవాలయం, గడ్డంవారిపల్లె రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



పెండ్లిమర్రి : ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



పెద్దముడియం : వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి



వేంపల్లె : రోగులకు మందులను అందజేస్తున్న జడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి

పెండ్లిమర్రి : పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్‌లు తెలిపారు. మండలంలోని రంపతాడు గ్రామ సచివాలయం పరిధిలోని ఎగువపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని వారు తనిఖీ చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలన్నారు. తీవ్ర అనారోగ్య సమస్యలు ఉంటే మెరుగైన సేవల కోసం వేరే అసుపత్రికి రేఫర్ చేయాలని వైద్యులకు సూచించారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే అకాంక్షతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈపథకాన్ని అమలు చేశాడన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పల్లెల్లోనే ప్రత్యేక వైద్యులచే వైద్య పరీక్షలు చేయిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని జంగాలపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలించి మాట్లాడారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. 432 మందికి వైద్య సేవలందించగా ఒకరిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. 99 మందికి కంటి పరీక్షలు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనువాసులరెడ్డి, జయరామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఉమాకాంత్ రెడ్డి, సి.రమణారెడ్డి, ఎ.వెంకటసుబ్బయ్య, మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రజలకు మెరుగైన వైద్యసేవలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మైలవరం మండలంలోని చిన్న కొమెర్ల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన సర్పంచ్ నారపురెడ్డి జగదీశ్వరరెడ్డితో కలసి పరిశీలించారు. 10 రోజుల నుంచి వలంటీర్లు, ఆశావర్కర్లు, గడప గడపకు వెళ్లి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, తహసీల్దారు తిరుపతయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, చెన్నకేశవరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ గుర్విరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని పోట్లదుర్తి గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. మాలెపాడు గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం హాయాంలో వీధులలో కనీసం సీసీ రోడ్లు కూడా వేయలేదన్నారు. ఇప్పుడు ప్రతి వీధిలో రోడ్లు వేశామన్నారు. అనంతరం వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులను ఉచితంగా అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారం వస్తువులను పర్యవేక్షించారు. గ్రామ సర్పంచ్ శకుంతలమ్మ, తహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఎస్.రంతుల్లయ్య, వైద్యులు సాయి చరిత, నాగర్జున, జ్యోత్స్న, స్పెషలిస్టు వైద్యులు హేమంత్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని జడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం మండలంలోని అలిరెడ్డిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. పేదలందరికి ఆరోగ్య భరోసా కల్పించాలనే లక్ష్యంతో సీఎం జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటనారాయణరెడ్డి, సర్పంచ్ నాగరాజు, నాయకులు ధనుంజయరెడ్డి, స్పెషలిస్టు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పైడికాలువ గ్రామ సచివాలయ పరిధిలోని ఆర్‌సీఎం పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మొత్తం 370 మందికి వైద్య సేవలను అందించినట్లు ఎంపీడీవో జుబేద, తహశీల్దార్ శంకర్ రావు తెలిపారు. వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 146 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. 88 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. 9 మందిని ఉన్నతస్థాయి వైద్య సేవలకై రెఫర్ చేశారు. అవ్వా తాత కార్యక్రమం కింద 48 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం మందులను, ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ రవీంద్రనాథరెడ్డి, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేములలో..

వేముల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి తెలిపారు. మండలంలోని భూమయ్యగారిపల్లెలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ చల్లా గంగాదేవి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి నిరుపేదకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు పాల్గొని వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. అన్ని రకాల వైద్య చికిత్సలు అందించి రోగులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరామిరెడ్డి, మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, వైద్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని బలపనూరులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కోరగుంటపల్లె ఆరోగ్య కేంద్ర డాక్టర్లు ప్రత్యూష, స్రవంతి, వైద్య సిబ్బంది దాదాపు 538 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంతకుమారి వైఎస్సార్ సంపూర్ణ పోషణ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు సంపూర్ణ పోషణపై అవగాహన కల్పించారు. ఈ వైద్యశిబిరాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచారి, ఈఓపీఆర్డీ పద్మనాభరెడ్డి, డి.టి. వెంకటరెడ్డి, వైకాపా నాయకుడు రామకృష్ణారెడ్డి, నరేష్‌లు పర్యవేక్షించారు.



వేముల : వైద్య చికిత్సలపై ఆరా తీస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ, పీసీబీ డైరెక్టర్లు



వల్లూరు : మందుల కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో జుబేద



సింహాద్రిపురం : రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థినులు ఉన్నతంగా ఎదగాలి



విద్యార్థినులతో వైవీయూ యూనివర్శిటీ డీన్ రఘుబాబు, తదితరులు

పులివెందుల టౌన్ : విద్యార్థినులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని వైవీయూ యూనివర్శిటీ డీన్ ప్రొఫెసర్ రఘుబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రెషర్స్‌డేని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ పెంచుకుని బాగా చదవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారని, కన్న తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనంతరం వైవీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటరామిరెడ్డి, ఎంఈఓ వీరారెడ్డి, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్యలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థినులకు వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి షీల్డ్, మెమెంటోలను అందజేశారు. విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు పుష్పగిరిలో సమూహిక పిండ ప్రదానం

వల్లూరు : పవిత్ర పుణ్య క్షేత్రమైన పుష్పగిరి కొండపైన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ సమీపంలో పవిత్ర పెన్నా నది ఒడ్డున రుద్రపాద ఆలయం వద్ద శనివారం పితృదేవతలకు అత్యంత ప్రీతికరమైన మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక పిండ ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం వుంటుందన్నారు. కుల మతాలతో సంబంధం లేకుండా ఎవరైనా తమ పితృదేవతలతో బాటు పరమపదించిన వారెవరికైనా పిండ ప్రధానం చేయవచ్చునని తెలిపారు. దేవస్థానం తరుపున పిండ ప్రధానానికి కావాల్సిన పసుపు, కుంకుమ, ఆకు, వక్కలు, పూలు, ఊది బత్తీలు, కర్పూరము, ఇస్తర్లు, బియ్యం, బియ్యం పిండి, నువ్వులు, దర్భ పవిత్రములు మొదలైన సామగ్రిని ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

దేశ సమైక్యతను పెంపొందించుకోవాలి

చెన్నూరు : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు మేరీ మిట్టి–మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చీర్ల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో దేశభక్తి భావనతో శిలాఫలకాలు నిర్మించారన్నారు. వీరులకు వందనం పేరుతో సైనికులను సన్మానించడం జరిగిందన్నారు. మండలంలోని 10 గ్రామపంచాయతీల నుంచి సేకరించిన మట్టి, ధాన్యమును మండల కేంద్రంలో ఒకటిగా చేసి మూడు కలశాలలో నింపి అనంతరం ముగ్గురు ప్రతినిధుల ద్వారా ఢిల్లీకి పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, నాయకులు ఎర్రసాని మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్‌ఎస్‌ఆర్, సమరత సేవ మండల అధ్యక్షుడు గురుప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలో కర్నూలును విజయవంతం చేయండి

కమలాపురం : ఈనెల 18న ఏపీ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో తల పెట్టిన చలో కర్నూలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరోగ్య మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఇతర నాయకులతో కలసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎంఆర్‌పీఎస్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 18న జరపతలపెట్టిన చలో కర్నూలును విజయంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కర్నూలు లోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే మాదిగల కురుక్షేత్ర మహా సంగ్రామానికి ప్రతి గ్రామం నుంచి మాదిగ సోదర సోదరీమణులు విశేష సంఖ్యలో హాజరై మన నాయకుడు దండు వీరయ్య మాదిగకు మద్దతు తెలియజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించి మాట నిలబెట్టుకోవాలన్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

లింగాల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. లింగాలలో కిమ్స్ సవేరా వారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించాలనే లక్ష్యంతోనే ప్రధాని ఆయుష్మాన్ భారత్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు రూ.5లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. దేశప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు తేరా మహేశ్వరరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

శౌర్య జాగరణ యాత్ర

ఎర్రగుంట్ల : పట్టణంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం శౌర్య జాగరణ యాత్రను నిర్వహించారు. పట్టణంలోని నడిపూరులో ఉన్న శ్రీరామాలయంలో నుంచి ఈ యాత్రను ప్రారంభించారు.

జడ్పీ బాలికల పాఠశాలలో సిబ్బంది కొరత

వేంపల్లె : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బంది కొరత ఉందని హెచ్‌ఎం నారాయణమ్మ తెలిపారు. గత జూన్ మాసంలో ఇక్కడ పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్‌పై వెళ్లారన్నారు. అప్పటి నుంచి బదిలీ సర్టిఫికెట్లు, ఉపాధ్యాయుల జీతభత్యాలు, అడ్మిషన్ల రిజిస్టర్ చేసేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె వివరించారు. పాఠశాలలో దాదాపు 875 మంది విద్యార్థులు, 50 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారన్నారు. రికార్డు వర్క్, ఇతరత్రా పనులు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ విషయంపై రెండు నెలల క్రితమే జడ్పీ సీఈఓకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారని, జూనియర్ అసిస్టెంట్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని ఉన్నతాధికారులను ఆమె కోరారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

ఎర్రగుంట్ల : పట్టణంలోని జగనన్న కాలనీలో ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జగనన్న కాలనీలోని రోడ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. స్థానిక అధికారుల వైఫల్యం కారణంగా జగనన్న కాలనీలో రోడ్లన్ని చాలా అధ్వానంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం రోడ్ల మరమ్మతుల కోసం రూ.4 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. కౌన్సిలర్ మహమ్మద్ ఆలీ, హౌసింగ్ ఏఈ రామకృష్ణ పాల్గొన్నారు.

పంట నమోదులో అభ్యంతరాలను తెలియజేయండి

వేముల : గ్రామాల్లో ఖరీఫ్ పంటలకు చేసిన పంట నమోదులో అభ్యంతరాలు ఉన్నట్‌లైతే తెలియజేయాలని ఏఓ చెన్నారెడ్డి రైతులకు సూచించారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు పంట నమోదు చేసిన రైతుల జాబితాపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఇందుకు సంబంధించి రైతుల జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమ, మంగళ వారాల్లో మండల వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ తుది ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామన్నారు. రైతు భరోసా కేంద్రంలో 591 మంది రైతులలో 583 మందికి ఈకేవైసీ పూర్తి చేశామన్నారు. మిగిలిన రైతులు కూడా త్వరగా ఈకెవైసీ చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఆర్‌బికె అసిస్టెంట్ హారిక పంట నమోదు తుదిజాబితాను రైతులకు చదివి వినిపించారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాల వెల్లువ



జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల వెల్లువల అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన స్థానిక శ్రీరామా టెంపుల్ సచివాలయం పరిధిలోని శ్రీరామా టెంపుల్, హోరేబు చర్చి, నగరిగుట్ట, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని ఆయన వివరించారు. భవిష్యత్తులో జరుగబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలకు మద్దతు తెలపాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వెంటనే అధికారుల ద్వారా పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కమిషనర్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, దూదేకుల సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్, కౌన్సిలర్లు లక్ష్మిప్రసన్న, గుల్జార్, రజియా, కోడిరమణ, పార్నపల్లికిశోర్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కో ఆప్షన్ చంద్రమౌళి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, వైఎస్సార్సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, రాజేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న డీఈఓ రాఘవరెడ్డి

జమ్మలమడుగు రూరల్ : విద్యార్థుల భద్రతపై ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పతంగే రామన్నరావు ప్రభుత్వ పాఠశాలలో నియోజకవర్గంలోని మైలవరం, పెద్దముడియం, ముద్దనూరు, కొండాపురం, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు మండలాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, అయా మండలాల విద్యాశాఖాధికారులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పాఠశాలల్లో ఉండే విద్యార్థుల భద్రత కోసం పాఠశాలస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఒకరి పట్ల ఒకరు వేధింపులు జరగకుండా చూడాలన్నారు.


విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వసుంధర

పులివెందుల రూరల్ : స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుక్రవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర మాట్లాడుతూ ఈ కళాశాల 2006వ సంవత్సరంలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారన్నారు. ఈ కళాశాల విద్యార్థులు కళాశాల వనరులను ఉపయోగించుకుని, బాగా చదువుకుని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే వైస్ ప్రిన్సి పాల్ సూర్యనారాయణరెడ్డి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంబంధించిన ఆర్–23 రెగ్యులేషన్ యొక్క సిలబస్, కళాశాల క్రమశిక్షణ, ఇంజనీరింగ్ విద్యపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరిసాగులో మెలకువలు పాటించాలి



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ మండల అధికారి రాజేంద్రప్రసాద్



చెన్నూరులో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి శ్రీదేవి

వేంపల్లె : వరిసాగులో రైతులు మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయశాఖ మండల అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం అలిరెడ్డిపల్లెలో రైతులు సాగుచేసిన వరిపంటలను ఆయన పరిశీలించారు. ఖరీఫ్‌లో వేసిన వరి పంటల్లో సుడిదోమ ప్రభావంతో అక్కడక్కడా సుడులుగా ఎండిపోవడాన్ని గుర్తించారు. దీని నివారణకు బుప్రోఫిజిన్, పైమిట్రోనైన్, డైనోటిప్యురాన్, ఇతోఫెన్ప్రాక్స్‌లలో ఏదో ఒక దాన్ని తగిన మోతాదులో నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు బిపిటి–5204 రకాన్ని కాకుండా ఎన్డీఎల్‌ఆర్, ఎమ్టీయూ, ఎన్‌ఎల్‌ఆర్, హెచ్ వంటి రకాలను సాగుచేస్తే సుడిదోమను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

చెన్నూరు : కేసీ కెనాల్ కింద పంటలు సాగుచేయని రైతులు తమపంట పొలాలలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎర్రసాని మోహన్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌లు శుక్రవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన రైతులకు ఖరీఫ్ పంటలపై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మండలంలోని, ఆయా రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వారు తెలిపారు. వర్షా భావం కారణంగా ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకంతో మీ దగ్గరలోని రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎస్. భాస్కర్ రెడ్డి, మండల అగ్రికల్చర్ అధికారి శ్రీదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ జి. రామకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.